జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 11-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 335 పేజీలు: 4 వెల : రూ.7



# జోరుగా.. పేకాట

* లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు విస్తృతం కావడంతో మకాం మార్చేసిన నిర్వాహకులు
* నగర శివారే అడ్డా
* ఎవరికీ అనుమానం రాకుండా గుట్టుచప్పుడు కాకుండా నిర్వహణ
* ప్రత్యేక బృందాలు దాడి
* 12 మంది జూదరుల అరెస్టు



**శ్రీకాకుళం క్రైం, మే 10 (వార్త):** శ్రీకాకుళం నగర శివారులో గుట్టుచప్పుడు కాకుండా పేకాట జోరుగా సాగుతోంది. నగరంలోని లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు అధికం కావడం, ఏకంగా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆకస్మిక తనిఖీలు చేస్తుండడంతో కొందరు పేకాటరాయుళ్లు తమ మకాన్ని నగర శివారుకు , కాలనీలకు తరలించారు. ఎవరికీ అనుమానం రాకుండా పేకాట నిర్వహిస్తున్నారు. పేకాటకు కూడా కొత్త వారిని నిర్వాహకులు రానీయడం లేదు. తెలిసిన వారితోనే ఒక డెన్ మాదిరిగా ఏర్పాటు చేసుకుని ఆడుతున్నారు. కొందరు పోలీసులకు ఈ విషయం తెలిసినా పెద్ద మనుషులే పేకాటను నిర్వహిస్తుండడం, ఆడడం చేస్తుండడంతో మాకెందుకులే అని మిన్నకుంటున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం నగరంలోని రామి గెడ్డ దరి ఫ్రెండ్స్ కాలనీలోని పేకాట ఆడుతున్న 12 మందిని ప్రత్యేక పోలీసుల బృందం శనివారం పట్టుకుంది. వారి నుంచి సుమారు రూ.1.72 లక్షల నగదుతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై రూరల్ పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. గత ఆరు నెలలుగా ఫ్రెండ్స్ కాలనీలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని పేకాట ఆడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పేకాట నిర్వహిస్తున్న వ్యక్తికి కొందరు పోలీసులతో సత్సంబంధాలు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావ ర్యాలీలు




3లో

## మహాలక్ష్మీనగర్‌లో చోరీ

* 15 తులాల బంగారం, 20వేల నగదు లూటీ
* దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు

**శ్రీకాకుళంక్రైం, మే 10(వార్త):** శ్రీకాకుళం నగరంలోని మహాలక్ష్మీనగర్ కాలనీలోని అజంతా గార్డెన్స్‌లో గురుమూర్తి అనే సీమెన్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. సీమెన్ కుటుంబీకులు పలాస మండలంలోని అక్కుపల్లిలో జరిగే వివాహానికి వెళ్లారు. దీంతో దొంగలు వీరి ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాను తెరిచి బంగారు ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం ఇంటికి వచ్చిన గురుమూర్తి కుటుంబ సభ్యులు తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించి అవాక్కయ్యారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచివుండడాన్ని గమనించి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాము సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. శ్రీకాకుళం సీఐ పైడపునాయుడు సైతం ఘటనా స్థలానికి వెళ్లి ఆరా తీశారు. క్లూస్ టీం ఇంటితో పాటు ఆవరణను గాలించారు. సీసీ కెమెరాను పోలీసులు తనిఖీ చేయగా, ఓ వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్టు గుర్తించారు. 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.20వేల నగదు చోరీ అయినట్లుగా గురుమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పలాస కిడ్నీ హాస్పిటల్‌లో నియామకాలు

**-289 దరఖాస్తులు.. అభ్యంతరాలకు అవకాశం**

**పలాస, మే 10(వార్త):** రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీల భర్తీకి జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆధ్వర్యంలో ఖాళీలైన రెసెప్షన్ కమ్ రిజిస్ట్రేషన్ క్లర్క్ -1, డయాలిసిస్ టెక్నీషియన్ -6, సీ-ఆర్మ్ టెక్నీషియన్-2, జనరల్ డ్యూటీ అటెండెంట్లు -3, సెక్యూరిటీ -1 పోస్టుల భర్తీకి మొత్తం 289 దరఖాస్తులు స్వీకరించామన్నారు. తాజాగా సవరించిన అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా, దానికి సంబంధించి అభ్యర్థులెవరైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఆధారాలతో కూడిన గ్రీవెన్స్ దరఖాస్తులను మే 12 నుంచి 14వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు హాస్పిటల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా పద్మజ కోరారు. పైన పేర్కొన్న పోస్ట్స్ ప్రొవిజనల్ లిస్ట్, గ్రీవెన్స్ ఫారమ్, పూర్తి వివరాల కోసం జిల్లా వెబ్‌సైట్ www.srikakulam.ap.gov.inను సందర్శించాలని కోరారు.

# త్వరలో జడ్జిల నియామకాలు చేపడతాం



**శ్రీకాకుళం, మే 10(వార్త):** జిల్లా పోర్టుఫోలియో హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి గారు జిల్లా కోర్టు ప్రాంగణంలో లో జరుగుతున్న వర్క్‌షాప్ నిమిత్తం జిల్లాకు రాగా, అతిథిగృహంలో వారిని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తంగి శివప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు అధ్వర్యంలో జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఎక్సైజ్ కోర్టు, మొబైల్ కోర్టులకు తక్షణమే మెజిస్ట్రేట్‌లను నియామకం చేయాలని, మౌళిక సదుపాయాల కల్పనకు సహకరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, గౌరవ మన పోర్ట్ పోలియో జడ్జి గారు తక్షణమే స్పందించి, ఈ సమస్య నా దృష్టిలో ఉంది, తొందరలోనే కొద్ది రోజుల్లోగా నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇప్పిలి సీత రాజు, కార్యవర్గ సభ్యులు భవానీ ప్రసాద్, వనజాక్షి, వరప్రసాద్, రమణమూర్తి, స్టేట్ బార్ మెంబర్ గేదేల వాసుదేవరావు, సీనియర్ న్యాయవాదులు పి వి రమణ ధయాల్, పివి రమణరావు, ఎన్ని సూర్యారావు, గణపతి పట్నాయక్, క్రాంతి, కిలారి ఈశ్వరరావు, తిరుపతి రావు, చలం, శేషగిరిరావు, ఆఫీస్‌నాయుడు, అన్నంనాయుడు, శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**శ్రీకాకుళం, మే 10(వార్త):** సామాజిక బాధ్యత మనందరిదని, వీలైనంతవరకు గుడ్డ (జూట్) సంచులను వినియోగించాలని జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన.అనిల్ శనివారం అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో జేసీఐ శ్రీకాకుళం వ్యవస్థాపకులు, డా. జామి భీమ శంకర్ సూచనలతో, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన.అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వద్దు, గుడ్డ సంచులు ముద్దు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె (జూట్) సంచుల వాడకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ఇంటి నుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం రానున్న ఆరోగ్యకర సమాజానికి శుభ సూచకమని, మార్పు మనతోనే మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలు వీలైనంతవరకు ప్లాస్టిక్ సంచులకు బదులు, గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. కార్యదర్శి తమ్మినేని.ఉష రాణి,మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులతో పర్యావరణ కాలుష్యం వాటిల్లటమే కాకుండా, కాన్సర్ తోపాటు అనేక రోగాలకు కారకులవుతామన్నారు. అలాగే ఒక్క సారి వాడి, బయటకు పారవేసే వాటిని వాడాలని, వాటిని రహదారులపై పారవేయకుండా రహదారికి ఇరువైపులా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తకుండీలో వేసి, పర్యావరణ పరిరక్షణతోపాటు, మున్సిపల్ దిగువస్థాయి ఉద్యోగులకు సహకరించిన వారవుతారన్నారు. అనంతరం జేసీఐ సభ్యులు, గ్రంధాలయ ఉద్యమ సంస్థ జిల్లా కన్వీనర్ బుడుమూరు. సూర్యారావు గుడ్డ సంచులను శ్రీకాకుళం బస్ స్టాండ్ కూడలి వద్ద ప్రయాణికులకు, వ్యాపారస్తులకు, బయట పళ్ళ వ్యాపారులకు సంచులను అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ జోన్ ఆఫీసర్ బెందాళం. వర లక్ష్మి, సభ్యులు లావణ్య. ఉర్లం. శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు పడనివ్వం : ఎమ్మెల్యే శిరీష



**పలాస, మే 10(వార్త):** తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కృషి చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస మండలం రామకృష్ణాపురం వద్ద ఉన్న ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో ఇంటింటికి మంచినీళ్ల కులాయి సుమారు 3కోట్ల 16 లక్షలతో జల్జీవన్ మిషన్ ద్వారా మంజూరైన పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా మూడు కోట్ల రూపాయలతో నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని వెల్లడించారు. దాంతోపాటు రహదారులు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇంటింటికి కులాయి ద్వారా నీరు ఇవ్వడానికి పథకాన్ని ప్రారంభించామని, మరి కొద్ది రోజుల్లో ఈ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పూర్తిస్థాయిలో కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పీరుకట్లవిఠల్, మాజీ కౌన్సిలర్లు లోడగల కామేశ్వరరావు, సవర రాంబాబు, టిడిపి మండల అధ్యక్షులు కుత్తుమ లక్ష్మణ్, టిడిపి నాయకులు సప్ప నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు




**శ్రీకాకుళం, మే 10(వార్త):** శ్రీకాకుళం 2వ డిపో గ్యారేజ్ ఆవరణలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏప్రిల్, 2025 మాసం నందు అత్యధిక కే.యం.పి.యల్. సాధించుటలో ప్రతిభ కనబరిచిన ఇద్దరు డ్రైవర్లలో ప్రధమ బహుమతి శ్రీ. యస్.అప్పన్న, ఇ.775888 ఏప్రిల్ మాసం నందు 142.62 లీటర్లు డీజిల్ ఆదా చేసినందుకు గాను రూ.500/- ల రూపాయలు, ద్వితీయ బహుమతి కింద యస్.లక్ష్మణ రావు, ఇ.776423, ఏప్రిల్ మాసం నందు 139.85 లీటర్లు డీజల్ ఆదా చేసినందుకు గానూ, వారికి రూ.300/- రూపాయలు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ.పి.కె. నందు ప్రతిభ కనపరిచిన ఏడుగురు ఉత్తమ ఉద్యోగులు:పి.రామక్రిష్ణ, ఇ.456410, కండక్టర్, రూ.100లు, ఎస్.జె.రావు, ఇ.775297, కండక్టర్, రూ.100లు, జి.కె.నాయుడు, ఇ.776425, డ్రైవర్, రూ.100, బి.ఆర్. మూర్తి, ఇ.775608, కండక్టర్, రూ.500, జి. చంద్రరావు, ఇ.450940, కండక్టర్, రూ.400, కె.వి. రమణ, ఇ.775996, కండక్టర్, రూ.300 చొప్పున ఒక్కక్కరికి నగదు పురస్కారం అందచేయడమైనది. ఇంధన పొదుపు గురించి, ఓ.ఆర్. పెంపుదల గురించి సూచనలు ఇవ్వడం జరిగిందని శ్రీకాకుళం 2వ డిపో మేనేజర్ శర్మ తెలి పారు. కార్యక్రమంలో చాణక్య, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్), రమేష్, డి.సి. (ఆయిల్స్), మూర్తి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.



## స్కేటింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం

**పలాస, మే 10(వార్త) :** స్కేటింగ్ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు గోపీచంద్ రోలర్ స్కేటింగ్ నిర్వాహకులు వెల్లడించారు. శనివారం నుండి స్థానిక గోపిచంద్ రోలర్ స్కేటింగ్ క్లబ్ ఆధ్వర్యం లో స్కేటింగ్ వేసవి తరగతులు నెల రోజులు పాటు నిర్వహి స్తున్నట్లు శిక్షకురాలు బి.చంద్రవతి తెలిపారు , ఈ తరగతులు జూన్ 10 వరకు ఉంటాయి అని ఇందులో స్కేటింగ్, రోల్ బాల్ , రోలర్ బాస్కట్ బాల్, గో గేమ్, మరియు యోగ. వంటి అంశాల్లో శిక్షణ తరగతులు ఉంటాయని వెల్లడించారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి అని ఆమె తెలిపారు. శిక్షణ కాలం ముగిసిన తరువాత జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలకు పంప బడును అని తెలిపారు.

## అన్న క్యాంటీన్ పనితీరు భేష్

**-అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్ నడిపేన రామారావు**




**పలాస, మే 10(వార్త):** క్యాంటీన్ పనితీరు బేస్ గా ఉందని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో శనివారం పారిశుధ్య పనులు పరిశీలనలో భాగంగా కాశీబుగ్గ 17వ వార్డు ఎంపీడీఓ ఆఫీస్ రోడ్ లో స్వీపింగ్ ప్రక్రియను పరిశీలించారు. కాశీబుగ్గ 13 వ వార్డు, వెజిటబుల్ డైలీ మార్కెట్ లో చిరు వ్యాపారస్తులకు శానిటేషన్ పై అవగాహన కల్పించారు. కాశీబుగ్గ, 14వ వార్డు, కేటీ రోడ్లో శానిటేషన్ ను పరిశీలించి, కాశీబుగ్గ రైల్వే క్వార్టర్స్ 9వ వార్డ్ వెంకటేశ్వర కాలనీలో శానిటేషన్ పరిస్థితిని పరిశీలించడం జరిగింది. పలాస, 28వ వార్డు, ఉదయపురం గొడగల వీధిలో డ్రైనేజెస్ పరిస్థితిని పరిశీలించి, సిల్ట్ లను తక్షణమే తొలగించవలసిందిగా పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించడం జరిగింది. 4వ వార్డు పద్మనాభపురం కాలనీలో మరియు అక్కుపల్లి జంక్షన్ లలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ను పై శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ రోడ్ లో గల అన్న క్యాంటీన్, రోజువారి ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా శనివారం కూడా బ్రేక్ ఫాస్ట్ టైం లో తనిఖీ చేశారు. టిఫిన్స్ గాని, ప్యూరిఫై డ్రింకింగ్ వాటర్ గానీ, క్వాలిటీ-క్వాంటిటీ గాని, వెలుపల-బయట శానిటేషన్ గాని బాగున్నాయి అని, పబ్లిక్ ఫీడ్ బ్యాక్ కూడా బాగుందని వెల్లడించారు.

## నదీ పరీవాహక ప్రాంతంలో డ్రోన్ నిఘా

**శ్రీకాకుళం, మే 10(వార్త):** నాగావళి నది పరివాహక ప్రాంతాలు మరియు నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టే దిశగా శనివారం శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు డచ్ బంగ్లా, కంపోస్టు కోలని, దమ్మవిది, గుడివిది మరియు నాగావళి నది పరివాహక ప్రాంతాలు,పట్టణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట , జూదం వంటి నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి, పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రైల్వే ట్రాక్ పై వృద్ధుడి మృతదేహం



**ఇచ్ఛాపురం, మే 10(వార్త):** ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ దగ్గరలో బాహుద నది బ్రిడ్జి పైన ఒక మృతి దేహం బ్రిడ్జి దాటుతుండగా ట్రైన్ ఆక్సిడెంట్ లో ఒక వృద్ధుడు చనిపోయి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. వృద్ధుడి వయసు 65 నుండి 70 సంవత్సరాలు ఉంటుందని, మృతుడు దుస్తులు వైట్ రంగు గల షర్టు పైన నిలువుగా నల్లని గీతలు. ఎర్రని లుంగీ. తల మెరిసి ఉన్నదని, మీసాలు గీసిఉన్నవని చెప్పారు. . పలాస జి ఆర్ పి పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఫోన్ నెంబర్9440627567 కి సంప్రదించాలన్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




**ఇచ్ఛాపురం, మే 10(వార్త):** ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ఈదుపురంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈదుపురం బస్ స్టాండ్ కూడలి వద్ద ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సింధూర్ కి ప్రతి ఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో హంగర్ బెహేర, బెహేర యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి లో పాస్టర్ జాన్సన్ ఆధ్వర్యము లో మన భారతదేశం యొక్క భద్రత కోసం, దేశ సంరక్షణ కోసం, సరిహద్దులో వీరొచ్చితంగా పోరాడుతున్న సైనికుల రక్షణ కోసం అలాగే యుద్ధం లో వీర మరణం పొందిన మన సైనికుల కోసం, దేశ జంతర్గత శాంతి కోసం, సంఘ విశ్వాసులు, పెద్దలు, స్త్రీలు, యూత్ అందరు కలిసి ఉపవాసం తో గొలుసు ప్రార్ధన చేసారు. ఈ కార్యక్రమం లో చర్చి అధ్యక్షులు ప్రత్తి విజయకుమార్, కార్యదర్శి తాతాజీ బాబు, ట్రెజరర్ వజ్రాపు వెంకటేష్, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్,



చర్చి సలహాదారులు జోష్ కుమార్, వీరకుమార్, స్త్రీల సమాజం కార్యదర్శి సుష్మ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావ ర్యాలీలు



**సంతబొమ్మాళి, మే 10(వార్త):** మురళి నాయక్ త్యాగాన్ని స్మరించుకుందాం భారత్–పాకిస్తాన్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ త్యాగాన్ని స్మరించుకుందామని కొత్తూరు యువత అన్నారు. శుక్రవారం రాత్రి సంతబొమ్మాళి మండలం వడ్డీతాండ్ర పంచాయతీ కొత్తూరు గ్రామ యువత కొవ్వొత్తులతో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో అట్టాడ తరుణ్ కుమార్, ప్రసాద్, హరీష్, లింగరాజు, ఉమా, మణి, దాస్, పవన్, గ్రామ యువత పాల్గొన్నారు.



**పలాస, మే 10(వార్త):** శ్రీ శ్రీ శ్రీ బంకేశ్వరి మాతా ఆలయం లో మన ప్రియతమ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పెహల్గం లో జరిగిన ఉగ్రదాడి కి బదులు తీర్చుకొనేందుకు పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని శనివారం బిజెపి నాయకులు పూజలు నిర్వహించారు. వీరోచితంగ పోరాడు తున్న మన వీరాజవాన్ లు సురక్షితంగా ఉండాలి అని మన ప్రజలు కు ఎటువంటి నష్టం లేకుండా ఉండాలని ప్రత్యేక పూజలు చేపట్టారు.

ఈకార్యక్రమం లో శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ వలన పాకిస్తాన్ గుండెల్లో భయబ్రాంతులు చెలరేగుతున్నవని భారత్ హీరోలు మన వీర జవాన్లుకు మా పూర్తి మద్దత్తు పలుకుతూ వారికి ఎటువంటి హానీ లేకుండా పాకిస్తాన్ టెర్రరిస్టులను సర్వనాశనం చేసి మన ఆక్రమిత కశ్మీర్ ను మన స్వాధీనం లోకి రావాలని ఇలాంటి విషయాలలో సరిఅయిన నిర్ణయం తీసుకొని ముందుకు నడిపించుతున్న మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మా సంఘీభావం తెలియ జేయు చూన్నాం.

ఈకార్యక్రమంలో కన్వీనర్ రామానంద స్వామి, అర్బన్ మండలం అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వర రావు, నర్తు రామారావు, గొంటి అప్పారావు,మామిడి వెంకటరావు, ఈశ్వర రావు, మొదలగు వారు పాల్గొన్నారు.



**ఎల్ఎన్‌పేట, మే 10(వార్త):** లక్ష్మీనర్సుపేట గ్రామంలో గల శ్రీ జగన్నాథ స్వామి మందిరం నందు పహల్గమ్ లో పాకిస్తాన్ ప్రేరిపిత తీవ్రవాదులు దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టిన “ఆపరేషన్ సింధూర్” విజయ వంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ యువ సేన సంఘం రాష్ట్ర అధ్యక్షుడుబీఒడియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుబీ సామాజిక వేత్త శివాజీ పాణిగ్రాహిబీ లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీదివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీ సామాజిక వేత్తబీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శిబీ సక్షం జిల్లా కన్వీనర్‌బీ గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధిబీపిపిఎవి మండల గౌరవ అధ్యక్షులుబీ సీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరియు టెలికాం సలహా మండలి జిల్లా సభ్యులు వాన సోమేశ్వర రావుబీఉప సర్పంచ్ అశోక్ పాణిగ్రాహిబీ మండల బిజెపి నాయకులు మహాంతి రవి కుమార్‌బీ రవీంద్ర పాణిగ్రాహిబీ టిడిపి నేత పి.నవరాజుబీ యువత , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వరాహ లక్ష్మీ నరసింహస్వామి ప్రతిష్ఠా మహోత్సవంలో కలమట

**కొత్తూరు, మే 10 (వార్త):** కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ పంచాయతీలోని మహాసింగిలో వెలసిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఏఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు, గ్రామస్థుల ఆహ్వానం మేరకు శనివారం పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా కలమటకు మేళతాళాలతో సాదర స్వాగతం పలికి, ఆలయ కమిటీ గోగుల వరప్రసాద్ నాయుడు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్‌నాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణ రావు ఆహ్వానించారు. అనంతరం కలమట వెంకటరమణ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546